## క్లుప్తంగా

### జగదీష్ రెడ్డికి స్వాగతం



సూర్యాపేటలో మాజీ మంత్రి జగదీష్ రెడ్డికి స్వాగతం పలికి సన్మానిస్తున్న నాయకులు

తిరుమలగిరి : మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి అమెరికా పర్యటన ముగించుకొని వచ్చిన సందర్భంగా సోమవారం నాగారం మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు సూర్యాపేటలో ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛాలు అందించి, శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నా యకులు కూరం వెంకన్న, చిప్పలపల్లి చిరంజీవి, చిప్పలపల్లి నాగార్జున, లింగమల్లు, మహేష్, నర్సయ్య, శివకుమార్ పాల్గొన్నారు.

**శేఖర్‌రెడ్డికి పరామర్శ**

సూర్యాపేట మండల పరిధిలోని సోలిపేట గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు బీరవోలు శేఖర్ రెడ్డి హైదరాబాద్‌లోని కామినేని ఆస్పత్రిలో వైద్యసేవలు పొందుతున్నారు. ఈ సందర్భంగా సోమవారం మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి ఆయనను పరామర్శించారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్య పరిస్థితిని వైద్యులతో మాట్లాడి తెలుసుకున్నారు. మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు.

### బాధితులకు అండగా ఉండాలి



ఫిర్యాదులను స్వీకరిస్తున్న ఎస్పీ నరసింహ

సూర్యాపేటటౌన్ : శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ బాధితులకు అండగా ఉండాలని ఎస్పీ కె.నరసింహ అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. పలువురు బాధితుల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులతో మాట్లాడి వారి అర్జీలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడారు. ఫిర్యాదుదారులకు భరోసా కల్పించాలని, ప్రతి అంశాన్ని చట్ట పరిధిలో పరిష్కరించడంలో, బాధితులకు న్యాయం చేయడంలో వేగంగా చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులను ఆదేశించారు.


### గణితం బోధించే టీచర్‌ను కేటాయించాలి

సూర్యాపేట: సూర్యాపేట మండలం యార్కారం గ్రామ హైస్కూల్‌కు లెక్కల ఉపాధ్యాయుడిని కేటాయించాలని పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎర్రఅఖిల్ కుమార్ కోరారు. సోమవారం పీడీఎస్‌యూ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా యార్కారం హైస్కూల్‌లో సర్వే నిర్వహించిన అనంతరం విద్యార్థులతో కలిసి ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. బడిబాట పేరుతో ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తున్నామని ప్రగల్భాలు పలుకుతున్న నాయకులు.. విద్యా సంవత్సరం ప్రారంభమై 10రోజులు దాటినా పాఠశాలల్లో అన్ని సబ్జెక్ట్‌లకు సరిపడా ఉపాధ్యాయులను కేటాయించలేదన్నారు. ఈ పాఠశాలలో పనిచేసే గణితం ఉపాధ్యాయుడు గత విద్యా సంవత్సరం ప్రారంభం నుంచి లాంగ్ లీవ్ పెట్టి విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నాడని తెలిపారు. తక్షణమే కలెక్టర్ స్పందించి ఈ పాఠశాలకు లెక్కల ఉపాధ్యాయుడిని కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ నాయకులు భీమనపల్లి ప్రకాష్, శ్రీవల్లి, విద్యార్థులు పాల్గొన్నారు.

### కుక్కల దాడిలో గాయాలు

తాళ్లగడ్డ (సూర్యాపేట) : సూర్యాపేట మండలంలోని రాయినిగూడెంలో వీధి కుక్కలు విపరీతంగా పెరిగిపోయాయి. ఆదివారం సాయంత్రం గ్రామానికి చెందిన ఎడ్ల అక్షర ఇంటి ముందు ఉండగా ఆకస్మాత్తుగా ఓ కుక్క వచ్చి దాడి చేసింది. ఈ దాడిలో పాపకు మూడు చోట్ల గాయాలయ్యాయి. గతంలో కూడా కొందరిపై వీధి కుక్కలు దాడి చేసిన సంఘటనలు ఉన్నాయి. వీధి కుక్కల దాడిలో గాయపడి ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఎడ్ల అక్షరను 11వ వార్డు కాంగ్రెస్ నాయకుడు వెలగబోయిన మధు పరామర్శించారు. వాళ్ల తల్లిదండ్రులు ఉపేందర్, కల్పనలను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పందిరి మల్లేష్, చిత్తలూరి కృష్ణ, ఎల్గూరి వెంకటేష్, ముత్యాల శేఖర్ పాల్గొన్నారు.

### పేదలందరికీ ఇళ్లు ఇవ్వాలి



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

చివ్వెంల : అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలని గ్రామీణ పేదల సంఘం జిల్లా కార్యదర్శి కోణకంచి వీరభద్రయ్య అన్నారు. సోమవారం ఆ సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కోడి బండ్లయ్య, ఉప్పుల మల్లయ్య, భాష్పంగు సునీల్, వీరబోయిన వెంకన్న, నల్లగొండ లింగయ్య, గుడ్డెటి మధుసూదన్, సిద్దుల వెంకన్న, బొల్లికొండ వెంకటేష్, కోడిరెక్క సీతారాములు, రాముల నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ ప్రమాదకరమైన వ్యసనం



సూర్యాపేట టౌన్ : పట్టణ పోలీస్ స్టేషన్‌లో అవగాహన కల్పిస్తున్న ప్రభుత్వ ఉపాధ్యాయుడు రాచకొండ ప్రభాకర్, పోలీస్ సిబ్బంది



అర్వపల్లి : తిమ్మాపురం జెడ్పీహెచ్‌ఎస్‌లో మొక్కలు నాటుతున్న ఎంఎన్‌ఓ ప్రభాకర్, ఉపాధ్యాయులు, తదితరులు



తిరుమలగిరిలో మాట్లాడుతున్న ఎస్‌ఐ



సూర్యాపేట : పెన్‌పహాడ్ మండలం దుబ్బతండా పాఠశాలలో మొక్క నాటుతున్న ఉపాధ్యాయులు



సూర్యాపేట టౌన్ : మత్తు పదార్థాల నిర్మూలనపై అవగాహన కల్పిస్తున్న పోలీస్ కళాజాత బృందం

సూర్యాపేటటౌన్ : డ్రగ్స వాడకం ప్రమాదకరమైన వ్యసనమని ఉపాధ్యాయుడు, సామాజిక కార్యకర్త రాచకొండ ప్రభాకర్ అన్నారు. సోమవారం అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణ పోలీస్ స్టేషన్‌లో డ్రగ్స్, మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలపై పోలీసులతో కలిసి పలువురికి అవగాహన కల్పించారు.

**పోలీస్ కళాబృందం ఆధ్వర్యంలో..**

మాదక ద్రవ్యాల నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం జిల్లా పోలీస్ కళాబృందం ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని పలు ప్రాంతాల్లో ప్రజలకు అవగాహన కల్పించారు. మాదక ద్రవ్యాల వల్ల కలిగే అనర్థాల గురించి వివరించారు.

తిరుమలగిరి : మాదక ద్రవ్యాల నిర్మూలనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఎస్‌ఐ వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం తిరుమలగిరి ఎక్స్ రోడ్డులో డ్రగ్స్ నివారణపై పోలీస్ కళాబృందం ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏఎస్‌ఐ నికోలస్, కానిస్టేబుళ్లు నరేష్ నాయక్, శివ కృష్ణారెడ్డి, కళాబృందం ఇన్‌చార్జ్ ఎల్లయ్య, గోపయ్య, నాగయ్య, ఈశ్వరాచారి పాల్గొన్నారు.

**మాదక ద్రవ్యాల నివారణ అందరి బాధ్యత**

సూర్యాపేట : మాదకద్రవ్యాల నివారణ అందరి బాధ్యత అని ఎంపీడీఓ వెంకటేశ్వర్‌రావు, ఎంఈఓ నకిరేకంటి రవి అన్నారు. మాదక ద్రవ్యాల నిర్మూలనపై అవగాహన వారోత్సవాల్లో భాగంగా పెన్‌పహాడ్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శులు నాగరాజు, రజనీరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అర్వపల్లి : అంతర్జాతీయ మాదక ద్రవ్య నిర్మూలన వారోత్సవాలలో భాగంగా సోమవారం అర్వపల్లిలోని పీహెచ్‌సీ, తిమ్మాపురం జెడ్పీహెచ్ఎస్, జాజిరెడ్డిగూడెం అంగన్‌వాడీ-2 కేంద్రాలలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పిల్లలకు వారోత్సవాల ప్రత్యేకత గురించి వివరించారు. ఆయా కార్యక్రమాల్లో ఎంఎన్‌ఓ కుంభం ప్రభాకర్, హెచ్‌ఎం ఇందిర, అంగన్‌వాడీ టీచర్ అంజమ్మ, మండల వైద్యాధికారి డాక్టర్ నగేష్‌నాయక్, సీహెచ్‌ఓ బిచ్చునాయక్, సూపర్‌వైజర్ లలిత, మాధవి, నీరజ, శైలజ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి**

యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సీఐ రఘువీర్‌రెడ్డి కోరారు. అర్వపల్లిలోని వైజంక్షన్‌లో సోమవారం డ్రగ్స్‌కు వ్యతిరేకంగా ప్రజలకు పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పీఎస్‌ఐ తేజస్విని, ఏఎస్‌ఐ మేకల రాములు, సిబ్బంది పోగుల శ్రీను, మణికుమార్, అశోక్, రవి, స్థానికులు పాల్గొన్నారు.

**పోలీస్ కళాబృందం ఆధ్వర్యంలో ప్రదర్శన**

మాదక ద్రవ్యాల నిర్మూలన, సైబర్ నేరాల పట్ల అప్రమత్తత, సీసీ కెమెరాల ఏర్పాటు, నేరాల నియంత్రణ, రోడ్డు భద్రత నియమాలు తదితర అంశాలపై జిల్లా పోలీస్ కళాబృందం ఆధ్వర్యంలో సోమవారం అర్వపల్లిలో కళాకారులు ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్‌ఐ రామకోటి, జిల్లా పోలీస్ కళాబృందం ఇన్‌చార్జ్ యల్లయ్య, కళా బృందం సభ్యులు, స్థానిక పోలీసులు పాల్గొన్నారు.

ఆత్మకూర్ (ఎస్) : విద్యార్థులు డ్రగ్స్, మద్యానికి దూరంగా ఉండాలని ఎస్‌ఐ శ్రీకాంత్ గౌడ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని మహాత్మా జ్యోతిబాపూలే బీసీ బాలుర గురుకుల పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు, హెడ్ కానిస్టేబుల్ వీరారెడ్డి, రమేష్ పాల్గొన్నారు.

తిరుమలగిరి : ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని ఎస్‌ఐ ఐలయ్య అన్నారు. సోమవారం డ్రగ్స్ నిర్మూలన వారోత్సవాల్లో భాగంగా నాగారం మండల కేంద్రంలోని జెడ్పీహెచ్‌ఎస్‌లో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్‌ఎం జ్ఞానేశ్వరచారి, పోలీస్ సిబ్బంది వెంకన్న, నర్సింహ, మురళి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



అర్వపల్లిలోని వైజంక్షన్‌లో అవగాహన..



ఆత్మకూర్ (ఎస్) : మొక్క నాటుతున్న ఎస్‌ఐ



నాగారంలోని జెడ్పీహెచ్‌ఎస్‌లో..

# వర్షాకాలం జాగ్రత్త!

- వ్యవసాయ భూముల్లో వేలాడుతున్న కరెంట్ తీగలు ప్రమాదకరం
- విద్యుత్ లైన్ల సమస్యపై అధికారులకు ఫిర్యాదు చేయాలి
- ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద సొంతంగా మరమ్మతులు చేసుకోవద్దని రైతులకు సూచిస్తున్న అధికారులు



మరమ్మతు చేస్తున్న విద్యుత్ సిబ్బంది(ఫైల్)

సూర్యాపేట : ఆరుగాలం కష్టపడి పంటను పండించే రైతులు వర్షాకాలంలో విద్యుత్‌తో జాగ్రత్తగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. వానాకాలం ప్రారంభం కావడంతో పంటల సాగుకు అన్నదాతలు సన్నద్ధం అవుతున్నారు. ఈ క్రమంలో విద్యుత్ స్తంభాలు ఉన్న చోట యంత్రాలతో దుక్కిదున్నే క్రమంలో పొరపాటున స్తంభాలను తాకినట్లయితే ప్రమాదాలు జరగవచ్చు. అలాగే పంట చేలలోని విద్యుత్ తీగలు కిందికి వేలాడినట్లు కనిపిస్తే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలి. మరమ్మతులు చేపట్టిన తరువాతనే సాగు పనులు చేయాలని విద్యుత్ అధికారులు రైతులకు సూచిస్తున్నారు.

**విద్యుత్ మోటార్లు బిగించే క్రమంలో..**

పంటలు సాగు చేసే ప్రతి రైతు వేసవిలో మోటార్లను తీసేసి వర్షాలు పడే సమయంలో మళ్లీ అమర్చే క్రమంలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ వద్ద సొంతంగా మరమ్మతులు చేస్తుంటారు. దీంతో విద్యుత్ మోటార్లు కాలిపోయే ప్రమాదం ఉందని అధికారులు చెబుతున్నారు. అంతేకాకుండా ప్రమాదకరం అని సూచిస్తున్నారు. రైతులు విద్యుత్ అధికారులను సంప్రదిస్తే విద్యుత్ పనులు చేయించి సరఫరాను పునరుద్ధరిస్తారు. రైతులు వ్యవసాయ మోటార్లకు నాణ్యమైన విద్యుత్ వైరును వాడాలని, అలాగే స్టార్టర్లను సురక్షితంగా ఉండే ప్రదేశంలో అమర్చాలని అధికారులు సూచిస్తున్నారు. పంట చేలల్లో మోటారు చుట్టూ పచ్చగడ్డి, నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, స్టార్టర్లకు సరైన రక్షణ కవచం లేకపోవడంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుందని తెలియజేస్తున్నారు.

**పంటల రక్షణకు విద్యుత్‌ను వాడొద్దు..**

పంటలు చేతికొచ్చే సమయంలో కొంత మంది రైతులు పంట చుట్టూ ఇనుప వైర్‌ను ఏర్పాటు చేసి దానిని విద్యుత్‌కు అనుసంధానం చేస్తారు. దీని వల్ల జంతువుల బారి నుంచి పంటలు కాపాడుకోవచ్చని రైతుల అభిప్రాయం. కానీ అది చాలా ప్రమాదకరమని, ఇదే సమయంలో రైతులు కూడా ప్రమాదం బారిన పడే అవకాశం ఉందని అధికారులు తెలుపుతున్నారు. ప్రతి రైతు విద్యుత్ వినియోగంలో తగిన జాగ్రత్తలు పాటిస్తూ పంటలు సాగుచేసుకోవాలని సూచిస్తున్నారు.

**అవగాహన కల్పించాలి**

పంట పొలాల్లో విద్యుత్ వినియోగంపై రైతులకు అవగాహన సదస్సులు నిర్వహించాలి. వర్షాకాలంలో విద్యుదాఘాతానికి గురై ప్రాణాలు కోల్పోతున్నారు. రైతులు వినియోగించే మోటార్లు సక్రమంగా ఉన్నాయో లేదో పరిశీలించి అప్రమత్తంగా ఉండాలి. లేకుంటే ప్రమాదాల బారిన పడే అవకాశం ఉంది.

– వెంకన్న, రైతు, అనంతారం

**అధికారులను సంప్రదించాలి**

వర్షాకాలం నేపథ్యంలో రైతులు విద్యుత్ వినియోగంలో జాగ్రత్తలు పాటించాలి. విద్యుత్ తీగలు, ట్రాన్స్‌ఫార్మర్లకు సొంతంగా మరమ్మతులు చేసుకోకుండా సంబంధిత అధికారులను సంప్రదించాలి. జాగ్రత్తలు పాటించకుంటే ప్రమాదకరమే. రైతులు చేసే చిన్నపాటి పొరపాటుతో ప్రాణం పోయే అవకాశం ఉంది.

– శ్రీనివాస్, విద్యుత్ ఏఈ, పెన్‌పహాడ్

# గిరిజన జాతి హక్కుల సాధనకు కృషి



మాట్లాడుతున్న నాగునాయక్

సూర్యాపేట : గిరిజన జాతి అభివృద్ధికి, హక్కుల సాధనకు ఆలిండియా బంజారా సేవాసంఘ్ విశేష కృషి చేస్తోందని ఆలిండియా బంజారా సేవ సంఘ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పాండు నాయక్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ధరావత్ వీరన్న నాయక్ అన్నారు. సోమవారం స్థానిక బంజారా భవన్‌లో నిర్వహించిన ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు గుగులోతు నాగు నాయక్ ప్రమాణస్వీకార మహోత్సవానికి ఆయన హాజరై మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర పాలకుల నిర్లక్ష్యం కారణంగా గిరిజన జాతి అన్ని రంగాల్లో వెనుకబడి ఉందన్నారు. గిరిజన జాతి ఐక్యంగా ఉంటూ హక్కులు, రిజర్వేషన్లు, సమస్యల పరిష్కారం కోసం పోరాడాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు గోపి నాయక్, లచ్చు నాయక్, వివి నాయక్, అజయ్ నాయక్, కాల్‌రాం నాయక్, హుస్సేన్ నాయక్, పాండు నాయక్, పులియా నాయక్, వెంకన్న నాయక్, సోమ్లా నాయక్, చత్రు నాయక్, అమ్మ నాయక్, రెడ్యా నాయక్, నాగు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# సామ్రాజ్యవాద కుట్రలో భాగమే దాడులు



మాట్లాడుతున్న మల్లు నాగార్జున్‌రెడ్డి

సూర్యాపేట : పాలస్తీనా, ఇరాన్‌లపై యుద్ధ దాడులు అమెరికా సామ్రాజ్యవాద కుట్రలో భాగమే అని సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలో రెండు రోజుల పాటు జరిగే సీపీఎం సూర్యాపేట నియోజకవర్గ స్థాయి పార్టీ సభ్యుల రాజకీయ శిక్షణ తరగతులను ఆయన ప్రారంభించి మాట్లాడారు. ట్రంప్ విధానాలకు వత్తాసు పలికే బీజేపీ పద్ధతులు మార్చుకోవాలని, లేకపోతే ప్రజా వ్యతిరేకతను చూడాల్సి వస్తుందని హెచ్చరించారు. ఉద్యమాల ద్వారా ఈ దోపిడీ, పెట్టుబడిదారీ వ్యవస్థను కూల్చాలని ప్రజలకు పిలుపునిచ్చారు. దేశంలో బీజేపీ విద్వేష రాజకీయాలు, మతోన్మాద రాజకీయాలు చేస్తున్న తీరుతో ప్రపంచం ముందు తలవంపుల పాలు కావాల్సి వస్తోందన్నారు. దీనికి వ్యతిరేకంగా పీడిత ప్రజా ఉద్యమాలను ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ శిక్షణ తరగతుల్లో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, కొలిశెట్టి యాదగిరిరావు, మట్టిపల్లి సైదులు, కోట గోపి, చెరుకు యాకలక్ష్మి, మేకనబోయిన శేఖర్, వేల్పుల వెంకన్న, పార్టీ పట్టణ, మండల కార్యదర్శులు అవిరే అప్పయ్య, వల్లపుదాసు సాయికుమార్, చిట్లింకి యాదగిరి, పిండిగా నాగమణి పాల్గొన్నారు.

**పెట్టుబడిదారులకు కొమ్ముకాస్తున్న పాలకులు**

నూతనకల్ : దేశంలో పాలకులు పేదల సంక్షేమాన్ని విస్మరించి పెట్టుబడిదారులకు కొమ్ముకాస్తున్నారని సీపీఎం జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లు నాగార్జున్ రెడ్డి అన్నారు. మద్దిరాల, నూతనకల్, తుంగతుర్తి మండలాలకు చెందిన ఆ పార్టీ నాయకులకు సోమవారం చిల్పకుంట్లలో ఏర్పాటు చేసిన రాజకీయ శిక్షణ తరగతుల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. దేశ సంపదను కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు దోచిపెడుతుందని ఆరోపించారు. కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు కొలిశెట్టి యాదగిరిరావు, కందాల శంకర్‌రెడ్డి, పోలోజు సైదులు, కోట గోపి, పులుసు సత్యం పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రతే ఆరోగ్యానికి మూలం



ప్రజలకు అవగాహన కల్పిస్తున్న అధికారులు

సూర్యాపేట : పరిశుభ్రతే ఆరోగ్యానికి మూలమని మున్సిపల్ అధికారులు ప్రజలకు సూచించారు. మున్సిపల్ కమిషనర్ బి.శ్రీనివాస్ ఆదేశాల మేరకు సోమవారం పట్టణంలోని 20వ వార్డు జమ్మిగడ్డలో 100 రోజుల కార్యాచరణలో భాగంగా అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ డీఈ సత్యారావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్ మాట్లాడారు. మిషన్ భగీరథ పథకంలో భాగంగా ప్రజలకు సరఫరా చేస్తున్న తాగునీటిని సమర్థంగా వినియోగించుకోవాలని అన్నారు. ప్రతి ఇంటి వద్ద నల్లాలకు మూతలు వేయాలని, నీరు వృథా కాకుండా చూడాలని సూచించారు. తడి, పొడి చెత్తను వేరు చేసి మున్సిపల్ వాహనాలకు ఇవ్వాలని, చెత్తను రోడ్లపై వేయొద్దని స్పష్టం చేశారు. వీధికుక్కల విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని, చిన్న పిల్లలను కుక్కల వద్దకు పోకుండా చూడాలని, పెంపుడు కుక్కలకు టీకాలు వేసి మెడలో బెల్ట్ వేసే విధంగా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పైప్‌లైన్ ద్వారా సరఫరా అయ్యే నీటిపై క్లోరినేషన్ టెస్టింగ్ చేశారు. అలాగే, నిరుపేద మహిళలను స్వయం సహాయక సంఘాలుగా ఏర్పాటు చేయాలని, చిరు వ్యాపారులను గుర్తించి వారిని స్ట్రీట్ వెండర్ గ్రూపులుగా తయారు చేయాలన్న ప్రతిపాదనలు తీసుకున్నారు. దీని ద్వారా వారికి ఉపాధి అవకాశాలు కల్పించేందుకు మున్సిపల్ శాఖ చర్యలు తీసుకుంటుందని వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ టీఎంసీ శ్వేత, ఏఈ తిరుమలయ్య, గౌసుద్దీన్, మనోజ్, బషుమియా, ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్ శివ ప్రసాద్, సమ్మి, వార్డు అధికారి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య



నాగారం మండలం డి.కొత్తపల్లిలో విద్యార్థులను ఆటోలో తీసుకెళ్తున్న ఉపాధ్యాయులు



తిరుమలగిరి : జలాల్‌పురం పాఠశాలలో టీవీ బహూకరిస్తున్న ఎంఎస్ ఫౌండేషన్ చైర్మన్ సత్యం

తిరుమలగిరి : ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని ప్రధానోపాధ్యాయురాలు జానకి అన్నారు. నాగారం మండలంలోని డి.కొత్తపల్లి జెడ్పీహెచ్ఎస్‌లో విద్యార్థుల సంఖ్య పెంచాలనే లక్ష్యంతో తన సొంత ఖర్చులతో విద్యార్థుల సౌకర్యార్థం చంద్రారెడ్డినగర్ నుంచి పాఠశాల వరకు సోమవారం ఉచిత ఆటో సౌకర్యం కల్పించారు.

**పాఠశాలకు టీవీ బహూకరణ**

తిరుమలగిరి : జలాల్‌పురం ప్రాథమిక పాఠశాలకు గ్రామానికి చెందిన ఎంఎస్ ఫౌండేషన్ చైర్మన్ ముత్తినేని సత్యం సోమవారం హెచ్‌డీ టీవీని బహూకరించారు. ఈ కార్యక్రమంలో హెడ్ మాస్టర్లు అశోక్, మమత, పంచాయతీ కార్యదర్శి రాధిక, గ్రామ పంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

**విద్యార్థులకు స్కూల్ బ్యాగులు పంపిణీ**

నూతనకల్ : మండల పరిధిలోని లింగంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ బృందం ఆధ్వర్యంలో 13 మంది విద్యార్థులకు సోమవారం స్కూల్ బ్యాగులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం శ్రీపంతులు యోగానందు చేతుల మీదుగా విద్యార్థులకు బ్యాగులు అందజేశారు. అలాగే గణిత ఉపాధ్యాయుడు గుండగాని శ్రీనివాస్ విద్యార్థులకు ప్లేట్లు, సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయురాలు పద్మ డైరీలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ పరిధిలోని హెచ్‌ఎంలు ఉప్పు నాగయ్య, యాదగిరి, విద్యా కమిటీ చైర్మన్ అమృతమ్మ పాల్గొన్నారు.

**పాఠశాలకు సీలింగ్ ఫ్యాన్లు అందజేత**

సూర్యాపేట : దోసపహాడ్‌లోని ప్రాథమికోన్నత పాఠశాల ప్రగతి పథంలో ముందుండటం అభినందనీయమని జిల్లా సీఎంఓ యర్రంశెట్టి రాంబాబు అన్నారు. సోమవారం పాఠశాల పూర్వ విద్యార్థి గద్దల అశోక్ రూ.10వేల విలువ చేసే సీలింగ్ ఫ్యాన్లను ఆ పాఠశాలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు పిండగ నర్సయ్య, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడు మామిడి వెంకన్న, అమ్మ ఆదర్శ కమిటీ చైర్‌పర్సన్ పందిరి రేణుక, వీరస్వామి, జానీ వర్మ, ఉపాధ్యాయులు కళ్యాణి, విజయకుమారి, వెంకన్న, విప్లవకుమార్ పాల్గొన్నారు.



ఉపాధ్యాయులు ఇచ్చిన బ్యాగులతో విద్యార్థులు



సీలింగ్ ఫ్యాన్లు అందజేస్తున్న దాతలు

### ఆలయ వార్షికోత్సవం

అర్వపల్లి : బొల్లంపల్లిలో శ్రీవిశాలాక్షి సమేత విశ్వేశ్వరస్వామి ఆలయ ద్వితీయ వార్షికోత్సవాన్ని సోమవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఉదయం అఖండ దీపారాధన, గణపతి పూజ, పుణ్యాహవచనం, మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం, రుద్రహోమం, మధ్యాహ్నం బలిహరణ, పూర్ణాహుతి కార్యక్రమాలు వైభవంగా నిర్వహించారు. అనంతరం భక్తులు, గ్రామస్తులకు బద్దం నిఖిల్‌రెడ్డి-స్నేహారెడ్డి దంపతులు అన్నప్రసాద వితరణ జరిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకుడు మోత్కూరి రాజుశర్మ, నిర్వాహకులు, గ్రామస్తులు, భక్తులు, పురోహితులు పాల్గొన్నారు.

### అనుమతులు లేని పాఠశాల బస్సులపై చర్యలు తీసుకోవాలి

ఆత్మకూర్ (ఎస్) : అనుమతులు లేని పాఠశాల బస్సులపై చర్యలు తీసుకోవాలని పీఓడబ్ల్యూ జిల్లా కార్యదర్శి కంచర్ల నర్సక్క డిమాండ్ చేశారు. సోమవారం తుమ్మలపెన్‌పహాడ్ గ్రామంలో విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి బస్సులను అడ్డుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ప్రైవేట్ స్కూల్ బస్సులకు ఎన్ని కిలోమీటర్ల వరకు అనుమతి ఉన్నదో తల్లిదండ్రులకు పూర్తిగా తెలియజేయాలని డిమాండ్ చేశారు. స్కూల్ బస్సుల్లో విద్యార్థులను పరిమితికి మించిన సంఖ్యలో తరలిస్తున్నారని, వేలకు వేలు ఫీజులు వసూలు చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు నాగయ్య, ఎల్లయ్య, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# దేశం గర్వించదగ్గ నాయకుడు శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ



తాళ్లగడ్డ (సూర్యాపేట) : జిల్లా కేంద్రంలో శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు



సూర్యాపేట : పెన్‌పహాడ్‌లో శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు

తాళ్లగడ్డ (సూర్యాపేట) : జన సంఘ్ పార్టీ వ్యవస్థాపకుడు శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ దేశం గర్వించదగ్గ నాయకుడు అని మాజీ మున్సిపల్ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ అన్నారు. సోమవారం సూర్యాపేట పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ దేశం కోసం ప్రాణత్యాగం చేసిన గొప్ప నాయకుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి ఎండీ అబిద్, జిల్లా ఉపాధ్యక్షుడు చల్లమల్ల నరసింహ, మండల అధ్యక్షుడు మాధవరపు అనిల్, జిల్లా నాయకులు పేర్వాల లక్ష్మణరావు, ధరావత్ శ్రీనివాస్ నాయక్, బండపల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

**దేశ సమగ్రత కోసం పోరాడిన నేత..**

సూర్యాపేట : దేశ సమగ్రత కోసం పోరాడి అసువులు బాసిన డాక్టర్ శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ ఆశయ సాధనకు కృషి చేయాలని బీజేపీ మండల అధ్యక్షుడు తాళ్లపల్లి మధుగౌడ్ అన్నారు. సోమవారం శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్ సందర్భంగా పెన్‌పహాడ్‌లో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో తూముల సాయి, బొలిశెట్టి పిచ్చయ్య, గుడపురి శ్రీను, సైదులు, వినోద్, అప్పయ్య, పరమేష్, వెంకన్న పాల్గొన్నారు.

## సంక్షిప్త సమాచారం

**పథకాలను సద్వినియోగం చేసుకోవాలి**

చివ్వెంల : మహిళలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి సీహెచ్. సంతోష్ కుమార్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని మహిళా సమాఖ్య భవనంలో నూతనంగా ఎన్నికైన సమభావన సంఘాల అధ్యక్షులకు నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. ప్రతి నెలా రెండుసార్లు సమావేశాలు నిర్వహించాలని, రికార్డులు సరిగా ఉండేలా చూసుకోవాలని అన్నారు. స్త్రీనిధి రుణాలు, రికవరీ కోసం మన స్త్రీనిధి యాప్ ద్వారా పేమెంట్ చేయాలని, ఎట్టి పరిస్థితుల్లో నగదు వసూలు చేయరాదని సూచించారు. ఈ కార్యక్రమంలో డీపీఎం లక్ష్మీనారాయణ, ఏపీఎం సైదయ్య, సీసీలు వెంకన్న, ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.

**వాటర్‌షెడ్ పథకంపై అవగాహన**

అర్వపల్లి : ప్రధానమంత్రి కృషి సించాయ్ యోజన ద్వారా చేపడుతున్న వాటర్‌షెడ్ పథకాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని డీపీడీ నారాయణరెడ్డి కోరారు. మండల పరిధిలోని కాసర్లపహాడ్ గ్రామంలో సోమవారం వాటర్‌షెడ్ పథకంపై సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. జాజిరెడ్డిగూడెం మండలంలోని ఏడు గ్రామాలలో వాటర్‌షెడ్ పథకం అమలవుతుందని, ఆయా గ్రామాల్లో 70 శాతం సబ్సిడీపై సన్న, చిన్నకారు రైతులకు వ్యవసాయ పనిముట్లు అందజేయనున్నట్లు చెప్పారు. ఈ సమావేశంలో ఎంపీడీఓ గోపి, వాటర్‌షెడ్ పీఓ వినయ్‌భార్గవ్, ఈసీ నగేష్, పంచాయతీ కార్యదర్శి నెహ్రూనాయక్, రైతులు, వివిధ శాఖల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.